# జి.జి.గాడి సెల్

**–భమిడిపాటి సోమయాజి**

ఏ పని చెయ్యాలన్నా బాగా ఆలోచిస్తేకాని ఆ పని మొదలుపెట్టడు ఆనంద్. ఇతనే కాదు! ఇతన్ని చిన్నతనంలో ఏ స్కూల్లో వెయ్యాలో బాగా ఆలోచించడంలో, ఒక సంవత్సరం వృధా చేశారు ఆనంద్ నాన్నగారు.

సాయంకాలం ఆరుగంటలయ్యేసరికి చెప్పిన ప్రకారం వచ్చేశారు ఆనంద్ మిత్రబృందం. ఈ సమావేశం ఒక హోటల్లో ఏర్పాటు చేశాడు ఆనంద్. ఒకళ్ళా ఇద్దరా అరడజను మంది మిత్రులు వచ్చారు. వీళ్ళందరికీ సెల్‌ఫోన్లు వున్నాయి. అసలు ఏ కంపెనీ సిమ్‌కార్డు కొంటే మంచిదో తెలుసుకోవడానికే ఈ మిత్రులందర్నీ పిలిచాడు ఆనంద్.

అందరూ తమ అభిప్రాయాలు చెప్పారు. ఒక మిత్రుడు మాత్రం "ఏదైనా కొనుగాని ఆనంద్! ఫలానా సిమ్ మాత్రం వద్దు. ఎందుకంటే అది మన హైదరాబాద్ లాంటి సిటీల్లో గుంజదు" అన్నాడు.

"ఏమిత్రా! ఎందుకని! అసలు గుంజదని ఎలా చెప్తున్నావు" అన్నాడు ఆనంద్.

"సిగ్నల్స్ సరిగ్గా రావు, ఆ కంపెనీ సిమ్ కొని మా మామయ్య నానా కష్టాలు పడి పడి, ఆఖరికి అది మార్చేశాడు" అన్నాడు ఆ మిత్రుడు.

## అమలినం

గుర్తొచ్చేను 'మైదానం'లో అమీనా
కృ.శా.గారి ఊర్వశి తాన తందానా!
అబ్బురపరిచే అరిశల జనవరి
నిలువక పారేను ప్రేమ గోదావరి!!
ఉబుసుపోని నాయుడు బావలకు
ఎగసన దోసే(చే) ఎంకి మాలచ్చులకు
శాపం తొలగిన కాలమిదే
మోక్షం పొందే తరుణమిదే!
సాగితే శృంగార ఏరువాకం
అందేను కదా అందని నాకం
అయితే ప్రేమతో మమేకం
'ఇహ'లోకం అంతా అమరైక వేద్యం

–పొన్నం శ్రీను

ఆ సింగినాదం. ఆ కంపెనీ టాక్‌టైమ్ ఎక్కువ ఇస్తుంది. అదే కొనమన్నాడు. ఇంకో మిత్రుడు.

ఆ మర్నాడు ఎలా అయితేనేం అదే సిమ్ కొన్నాడు ఆనంద్. ఒకేసారి చాలా డబ్బు ఖర్చుపెట్టి ఎక్కువ టాక్ టైమ్ వున్న సెల్‌ఫోన్ ఏర్పాటు చేసుకున్నాడు. సాయంకాలం ఆఫీసు నుంచి అలసిపోయి ఇంటికి వచ్చిన ఆనంద్‌ని అడిగింది "మొత్తం ఎంత ఖర్చయింది" అని శ్రీమతి ఆనంద్.

మూడువేలు అయింది అని ఆ సెల్ ఆమెకి ఇచ్చాడు. కరీమ్‌నగర్‌లో వున్న ఆమె అక్కయ్యతో సెల్‌లో మాట్లాడి సంతోషించింది. బాగానే గుంజింది అని సంతోషించాడు ఆనంద్ "బాగుందండి! ముద్దొస్తోంది బుజ్జిముండ!" అంది శ్రీమతి ఆనంద్.

"మరేమనుకున్నావ్!" అన్నట్లు ఫోజ్ పెట్టాడు ఆనంద్.

"సంక్రాంతి పండగ ముందు కొన్న సెల్ ఫోన్తో సంక్రాంతి సంబరాలు చేసుకుందాం!" అన్నాడు ఆనంద్.

"ఈ సంక్రాంతికి మాత్రం నాకు చీర ఎక్కువ ఖరీదు పెట్టి కొనకండి! ఈ సెల్‌కే మూడువేలు ఖర్చయిపోయింది. రెండువేలుపెట్టి బచ్చలపండు రంగు చీర కొని తెండి" అంది.

"అలాగేలే" అన్నాడు. రెండు రోజులు గడిచింది. ఆఫీస్‌కి వెడుతూ సాయంకాలం. నువ్వు కూడా రావోయ్ చీరకొందాం' అన్నాడు.

"నేనెందుకండి! మీ దగ్గర సెల్ వుంది కదా ఏదైనా అవసరమైతే నేను ఫోన్ చేస్తానంది" శ్రీమతి ఆనంద్.

సాయంకాలం ఆఫీసునుంచి షాప్‌కి వెళ్ళాడు ఆనంద్.

అదే సమయంలో పక్కింటి పంకజాక్షిగారు వచ్చి "అదేమిటమ్మా! ఇంకా పండక్కి చీర కొనలేదా దాచేశావా" అంది.

"లేదండి ఈరోజు సాయంకాలం మావారు తెస్తారు బచ్చలపండు రంగు చీర తెమ్మన్నా" అంది శ్రీమతి ఆనంద్.

"నీ దగ్గర మొన్న ఒక చీర చూశాను, అది బచ్చలిపండు రంగుకి చాలా దగ్గరగా వుందికదా! మళ్ళీ అదే

రంగు చీర ఎందుకు!" అంది పంకజాక్షి.

"అవునండి నిజమే! వుండండి మావారి దగ్గర సెల్ ఫోన్ వుంది వెంటనే ఆ రంగు చీరవద్దని చెప్పేస్తా!" అంది శ్రీమతి ఆనంద్.

## కాముక గుండెల్లో పిడిబాకువై

అమ్మా! అమ్మమ్మా! నాన్నమ్మా!
నా సహోదరీ! నే తాళికట్టిన అలీ!
జాగ్రత్త!
నీ వయసు ఆరైనా అరవై అయినా
నువ్వు ఇంట్లో ఉన్నా బజారుకెళ్ళినా
కూలికెళ్ళినా నాలికెళ్ళినా
చివరికి శవానివై మార్చురీకెళ్ళినా
జాగ్రత్త! జాగ్రత్త!
ఇది మానవత నిండిన లోకమనీ
మగవాళ్ళంతా తాళికి నిబద్ధులనీ
అమాయకంగా భావించే మహిళా
నీది బాల్యమైనా యౌవనమైనా
కౌమారమైనా వృద్ధాప్యమైనా
అసలు ఆడది అనిపించుకు జన్మే
ప్రమాదమని తెలుసుకో!
ఇది కాముకులు నిండిన ప్రపంచం
అంతా నీవాళ్ళే అయినా నీకు కానివాళ్ళే!
అక్కా చెల్లీ తల్లీ అని ఆప్యాయతలొలికించినా
అడుగుతీసి అడుగు వేసే లోపల
కామించి కాలరాచి ప్రాణం తీసేవాళ్ళే!
ఎప్పుడు ఎవరిలో ఏ క్రూరమృగం ప్రవేశిస్తుందో!
ఎప్పుడు ఎవరిలో ఏ రాక్షసుడు ఆవహిస్తాడో!
నువ్వు మేలుకునే వుండాలి
మెలకువతోనే వుండాలి
ఇది కాముకులు నిండిన ప్రపంచం
ఇది ఎవర్నీ నమ్మరాని లోకం
తియ్యని మాటలకు మనసు మరచిపోక
కపట ప్రేమలకు లొంగిపోక
ఎదుటి వాడి గుండెల్లో
ఎప్పుడూ పిడిబాకులా ఉండు!

-వి. సూర్యారావు

సెల్‌కి ఫోన్ చేసింది. సిగ్నల్స్ గుంజలేదు! శ్రీమతి చెప్పింది ఏం అర్థంకాలేదు! మధ్యలో "ఏమిటి" అని అడిగితే షాపులో చాలా మంది భార్యా విధేయుడు అను కుంటారని భయం! పండగ హడావిడి! ఈ లోపులో బిల్ ఇచ్చేసి చీర కౌంటర్లో తీసుకోమన్నాడు సేల్స్‌మాన్.

మళ్ళీ సెల్ మోగింది. "నే చెప్పిన చీర" అన్నంత వరకూ వినిపించింది. సిగ్నల్స్ సరిగ్గా గుంజలేదు.

"ఆ! ఆ! నువ్వు చెప్పిన చీరే తీసుకున్నాను" అని ఆనంద్ జవాబు.

ఇంటికి వెళ్ళి ఆ బచ్చలిపండు రంగు చీర శ్రీమతికి ఇచ్చాడు.

ఆ చీర చూసి అగ్గి మీద గుగ్గిలం అయింది శ్రీమతి. "ఏం సెల్ అండీ! మూడువేలు తగలేశారు! నే చెప్పింది మీకు వినపడదు! మీరు చెప్పేది నాకు వినపడదు! పైగా,ఏ సెల్‌ఫోన్ బెటర్ అని తెలుసుకోవడానికి రెండు వందలు హోటల్ ఖర్చు!"

"నన్నేం చెయ్యమంటావ్ చెప్పు. ఆ షాప్ అసలే రష్‌గా వుంది. సిగ్నల్స్ గుంజలేదు"

"సిగ్నల్స్ గుంజని ఫోన్ ఎందుకు తీసుకున్నారు! పోనీ మనమేమైనా సిగ్న ల్స్‌కి దగ్గరగా వుండడానికి, కొండమీద తిరిగే వాళ్ళం కాదుకదా!" అంది.

"రేపు ఇచ్చేసి ఇంకో చీర నెమలికంఠం రంగుది తీసుకురండి" అంది.

"ఆ షాపులో ఒకసారి తీసుకున్న బట్టలు వాపసు తీసుకోడు" అన్నాడు ఆనంద్.

సరే నా ఖర్మ అని అన్నం తినడం మానేసి తలకి గుడ్డకట్టుకుని పడుకుంది.

❖ ❖ ❖

ఆ మర్నాడు ఆఫీసులో ఫ్రెండ్స్‌కి ఈ రభస చెప్పాడు.

"ఏమిటోరా! ఈ సిగ్నల్స్ గుంజటం లేదు!" అన్నాడు ఆనంద్.

ఒకసారి ఆ సెల్‌ఫోన్ కంపెనీకి వెళ్ళమన్నారు. మిత్రుల సలహా మేరకు ఆ కంపెనీకి వెళ్ళి మేనేజర్‌ని కలిసి ఈ గుంజటంలేదు అని చెప్పడాన్ని ఇంగ్లీషులో ఏమంటారో తెలియక తెలుగులో చెప్పాడు.

"ఓ మిస్టర్ గుంజు వజ్ ట్రాన్స్‌ఫర్డ్ టు చెన్నై" అన్నాడు ఆ తెలుగు తెలీని మేనేజర్.

సరే అని అక్కడ వున్న ఒక తెలుగు ఆయనకి చెప్పాడు.

"ఆ! అదేం లేదు సార్ అందరికీ గుంజుతున్నప్పుడు

మీ ఒక్కరికీ సిగ్నల్స్ ఎందుకు గుంజవు సార్. ఒకరికి గుంజి ఇంకొకరికి గుంజకపోవడానికి ఇదేం చెయ్యి, కాలు కాదు కదా సార్!" అన్నాడు ఆ తెలుగాయన.

అంతా నా ఖర్మ అను కున్నాడు. గుంజకపోతే పోయే మధ్యలో క్రాస్ టాక్ కూడా రావడం మొద లయింది ఆనంద్ సెల్ ఫోన్లో.

ఒకరోజు సాయం కాలం సినిమా ప్రోగ్రామ్ పెట్టు కున్నారు ఆనంద్ అండ్ శ్రీమతి ఆనంద్.

సాయంకాలం డైరెక్ట్‌గా హాలుదగ్గరికి వచ్చెయ్య మన్నాడు శ్రీమతిని. అయి దున్నరకి సెల్ మోగింది. "హలో" అన్నాడు. అతని శ్రీమతి మాట్లాడుతోంది. మధ్యలో ఎవ్వరో మాట్లాడారు. సినిమా క్యాన్సిల్ చేద్దా మని తొందరగా ఇంటికి వచ్చెయ్యమని.

ఆ ఫోన్ కాల్ ప్రకారం ఆనంద్ ఇంటికొచ్చేశాడు. అతని శ్రీమతి సినిమా హాల్‌కి వెళ్ళిపోయింది. ఇద్దరూ మళ్ళీ ఇంటిదగ్గర కలుసు కోవడానికి రెండు గంటలు పట్టింది. గొడవలై నాయి!

ఎవ్వరి సెల్‌కో వెళ్ళ వలసిన కాల్ ఆనంద్ సెల్ గుంజింది. అఖ్ఖర్లేనివి అన్నీ గుంజుతుంది. కావలసినవి గుంజదు. ఇద్దరికీ అన్న ప్రాశన లేదు ఆరోజు రాత్రి!

❖ ❖ ❖

ఆ మర్నాడు పొద్దున్నే "బుర్రగుంజు" తీసుకుని ఊర్నుంచి వచ్చాడు ఆనంద్ బావమరిది.

అదేమిట్రా అంటే "బుర్ర గుంజు" అన్నాడు.

ఆ బుర్రగుంజు మీ బావకి పెట్టు. ఆయన సెల్ సిగ్నల్స్ గుంజటంలేదు, ఆయన ఈ బుర్రగుంజు తింటేనైనా ఆ సెల్ గుంజుతుందేమో" అంది శ్రీమతి ఆనంద్.

"ఆ! నాకు చెప్పకుండా కొంటే అంతే మరి" అన్నాడు బావమరిది.

సాయంకాలం, "బట్టలు ఆరేసుకోవడానికి దొడ్లో ఒక తాడు కడదాం" అంది తన తమ్ముడితో శ్రీమతి ఆనంద్.

"బావరానీ! మగాడు కదా, తాడు బాగా గుంజు తాడు" అన్నాడు.

"ఆc! ఆయన గుంజు తారూ...ఆయన తాడూ గుంజ లేరు! ఆయన సెల్ ఫోన్ సిగ్నల్సూ గుంజలేదు" అంది శ్రీమతి ఆనంద్.

సాయంకాలం ఈ జోక్స్ ఆనంద్‌కి తెలిసి బాధ పడ్డాడు మర్నాడు ఆఫీసులో మిత్రులకి చెప్పారు. అప్పట్నుంచీ ఆనంద్‌ని "గుంజో గుంజు" అంటూ ఏడిపించేవారు మిత్రులు.

## సొల్యూషన్!

భరతమాతదేకులం?
తెలుగు తల్లిదే కులం?
మనకెందుకు కులాల కలకలం?
పవిత్ర భారతంలో...
బ్రాహ్మణుడు కానివారెవరు?
నాయీబ్రాహ్మలు.. విశ్వబ్రాహ్మలు
ఇలా కులాల చివర బ్రాహ్మణ
బిరుదు తగిలించుకోవటం
చూస్తుంటే యావన్మందీ
బ్రాహ్మణ కులమేన అన్పించకపోదు!
లింగ భేదం లేక.. అన్ని కులాల్లోనూ
'పౌరోహిత్యం' యదేచ్ఛగా జరుగుతోంది!
ఉద్యోగాలు.. కులాంతర
వివాహాల మాట సరే సరి!
మల్లెపందిరికి అల్లుకున్నట్టు
కులాంతర వివాహాల వెల్లువ
దశదిశలా పాకుతోంది!
ప్రపంచ దేశాలలో ఎక్కడా లేని
కులాల 'సంత' ఇక్కడెందుకో?
కులాల 'కుంపట్లు' రాజుకోకుంటే
భేదాలు.. వైరాలు... వైషమ్యాలూ వుండవ్!
అందుకే.. వినుడు.. వినుడు జనులారా
మానవులంతా ఒకే కులం!
అదే మనందరికీ ఎనలేని బలం!
ఈ అణుయుగాన సైతం
కులాల కుమ్ములాట లేల?
సంఘటితంగా అందరిదీ
'భారతీయ కులం' అనునినాదాన్ని
'ఓ.కే' చేస్తే... కంట్రీలో ప్రాబ్లమ్
సాల్వ్ అయి శాశ్వతంగా సమసిపోతుంది!!

-యస్. వివేకానంద

తర్వాత కొన్నాళ్ళకి ఆనంద్ చాలా కోపంతో ఆ సెల్‌ఫోన్ కంపెనీకి వెళ్ళాడు. "ఏమిటి సార్ మళ్ళీ ఏదైనా ప్రాబ్లమా!" అన్నాడు అక్కడవున్న తెలుగాయన.

అదే పాత ప్రాబ్లమ్ ఇది గుంజడంలేదు అని తాడు కట్టి మెళ్ళో వేసుకున్న తన సెల్‌ఫోన్ చూపించాడు.

మరి ఆ తెలుగాయన ఏంబాధల్లో వున్నాడో! "అయితే వుండండి! గుంజటం లేదా!" అంటూ ఆ సెల్‌ఫోన్ తాడుగట్టిగా పట్టుకుని, శక్తినంతా ఉపయోగించి ఒక గుంజు గుంజాడు. అంతే ఆ తాడు తెగింది. అక్కడ ఇంక ఎవ్వరూ స్టాఫ్ లేరు. అప్పటికే రాత్రి ఎనిమిదయి పోయింది. "సారీ సార్ కొత్త తాడు కొనుక్కోండి! ఈ పది రూపాయలు తీసు కోండి! నేనేం చెయ్యను సార్! సెల్‌ఫోన్ గుంజక పోతే ఆకాశంలోకి మేమే మైనా ఎగురు తామా క్షమించండి.

రోజూ నేనింటికి ఆల స్యంగా వెడుతున్నాను. మా ఆవిడ నన్ను గుంజి కొడు తోంది. ఆఫీస్‌కి చాలామంది వచ్చి గుంజ టంలేదని చెవు తూంటే విని గుంజటం లేదని విచారించనా ఇంట్లో మా ఆవిడ గుంజు తున్నందుకు సంతోషిం చనా" అని ఆ తెలుగు ఆయన బాధపడ్డాడు.

## మళ్ళీ కొత్తగా

నినాదాలు శిరసెత్తుతాయి
పాటలు ప్రవహిస్తుంటాయి
పథకం మాత్రం సిద్ధం కాదు

కళ్ళు పొగలు కక్కుతుంటాయి
కాళ్లు కవాతు చేస్తుంటాయి
డొక్కలు పిక్కటిల్లుతుంటాయి
మంటలు మాత్రం అంటుకోవు

వ్యూహాలు పదునెక్కుతాయి
బలగాలు బరిలోకి దిగుతాయి
శంఖారావాలు ప్రతిధ్వనిస్తాయి
యుద్ధం మాత్రం మొదలు కాదు

మరమ్మతులు మొదలయ్యాయి
గాయాలకు కుట్లు వేస్తున్నారు
రక్తపు నమూనాలు సేకరిస్తున్నారు
నినాదాల్ని నిజనిర్ధారణ చేస్తున్నారు
మళ్ళీ కొత్తగా స్వరం పురి విప్పుతోంది

–ఎమ్వీ రామిరెడ్డి

## నా దేశం

నేనెన్నో సాధించాలనుకున్నాను
కాని నన్నే ఎందరో సాధిస్తున్నారు!
కుల మతాల కతీతంగా పోవాలని
అంటే నన్నో వెర్రి వెంగళప్పన్నారు
కూటికీ గుడ్డకూ కరువొచ్చిందంటే
పగలబడి నవ్వింది ధని'కులం!'
అడుగంటిన మానవత్వాన్ని
తట్టి లేపుతానంటే వింతగా చూశారు
ఈ నా దేశం బాగుపడాలని
నేనొక్కణ్ణనుకుంటే సరిపోతుందా?
కన్నతల్లినే కాదనే కర్కోటకుల మధ్య
మాలాటి కవులేం వుద్ధరిస్తారు దేశాన్ని?
ప్రతివారిలో ఉద్భవించాలి
ఈ దేశం నాదనే భావం
అపుడే కదా మన జాతి గౌరవం నిలిచేది
ప్రగతి పథాన నడిచేది

–ఆచార్య నరేంద్ర

అదంతా విని ఆనంద్ సెల్ వున్న వాళ్ళకి గుంజుడు లేకుండా చేసి సెల్ లేని వాళ్ళకి భార్య గుంజుడు పెట్టిన భగ వంతుని లీలలు గురించి ఆలోచించడం మొదలు పెట్టాడు.

ఆ మర్నాడు ఆఫీస్‌లో, ఆ సెల్ కంపెనీలో తాడు తెగిపోయినట్లు చాలా ఆప్తమిత్రుడు ఒకతనికి చెప్పాడు.

"అయ్యో! నిన్న శుక్రవారం కూడాను! ఆ తాడు నిన్నే తెగిపోవాలా!" అని బాధపడ్డాడు.

ఈరకంగా ఈ గుంజని సెల్‌తో నానా అవస్థలూ పడ్డాడు ఆనంద్.

"గుంజో గుంజు గాడు" అనీ "జి.జి.గాడు" అనీ మిత్రులు జోక్స్ వేసేవారు.

మరి ఏ ముహూర్తానా ఆ తాడు తెగిపోయిందో కాని, రేవు నిమజ్జనమనగా ఖైరతాబాద్ వినాయకుడ్ని చూడ్డానికి వెళ్ళిన ఆనంద్ సెల్‌ఫోన్ ఆ విపరీతమైన జనంలో, చడీ చప్పుడూ లేకుండా గుంజుకుపోయాడు ఒకడు. ఈ సెల్‌ఫోన్ పోయింది... అని తెలిసిన ఆఫీసు మిత్రులు "దొంగల సిగ్నల్స్ ముందు ఈ సెల్ సిగ్నల్స్ ఎంత! అవి బాగా పనిచేసుంటాయి! అందుకే పోయింది!" అన్నారు. ■